# 13వ తేదీన జరిగే రంపచోడవరం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసులందరూ తరలిరండి.ఆదివాసి హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ పిలుపు.





**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం :** ఆదివాసులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారణకై ఈనెల 13వ తేదీన రంపచోడవరం ఐటిడిఏ ముట్టడి కార్యక్రమానికి ఆదివాసులందరూ తరలిరావాలని ఆదివాసీ హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ డివిజన్ ప్రెసిడెంట్ మడి మురళి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మడి మురళి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం పరిధిలోని దండంగి,మూలపాడు గంగంపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీలలో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశాల్లో మడి మురళి మాట్లాడుతూ... 2025 మెగా డీఎస్సీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసి నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.ఈ విషయంపై గతంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐటీడీఏల వద్ద ధర్నాలు,రాస్తారోకోలు,ర్యాలీలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టి 2025 మెగా డీఎస్సీలో ఉన్న షెడ్యూల్డ్ ప్రాంత టీచర్ పోస్టులు మినహాయించి ప్రత్యేక డీఎస్సి ప్రకటించాలని డిమాండ్ చేసినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆదివాసి నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అదివాసీ ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ లో తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని,ఆదివాసీ యువతకు ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు 100 శాతం ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలని,ఎన్నికల ముందు ఏపీ సీఎం అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు జీఓ నెంబర్ 3 ని పునరుద్ధరించి వంద శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలుచేయాలని,ఆశ్రమ పాఠశాలలో ఏఎన్ఎం పోస్టులు భర్తీ చేయాలని మరియు 1/59,1/70,పెసా చట్టం,అటవీ హక్కుల చట్టం,2013 పోలవరం ప్రాజెక్టు భూ సేకరణ చట్టం పటిష్టంగా అమలు చేయాలని మొదలైన సమస్యలను పరిష్కరించాలని శాంతియుతంగా ఈ నెల 13 వ,తేదీన రంపచోడవరం ఐటీడీఏ ముందు జరిగే ముట్టడి,ర్యాలీ కార్యక్రమాన్నికి అదివాసీప్రజానీకం అందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి మిర్తి వాడ సాయికిరణ్ రెడ్డి,శారపు నవీన్ కుమార్, మడకం సూర్య కుమారి,మిర్తి వాడ సూరారెడ్డి, రమాదేవి,వరలక్ష్మి, సర్పంచ్ తోకల నాగరత్నం,ఏపీ ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర మొదలైన వారు పాల్గొన్నరన్నారు.

# మంత్రి ఆర్ దామోదర్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**సామాన్యుడి అస్త్రంవైరా :** కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మరణం అత్యంత బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఈరోజు సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం, తుంగతుర్తి నివాసంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిగారి నివాసంలో ఆయన పార్థివ దేహానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు , ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. కొన్ని దశాబ్దాల పాటు ఉమ్మడి నల్లగొండ రాజకీయాలలో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి గారిని తెలిపారు. అలాంటి గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం ఎంతో విషాదకరమన్నారు. ప్రజా సేవల పట్ల ఆయన చూపిన అంకితభావం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని, రాజకీయాల్లో విశిష్టమైన స్థానం సంపాదించుకుని, ప్రజలతో మమేకమై, కష్టసుఖాలలో తోడుగా నిలిచిన ఓ గొప్ప నాయకుడిని కోల్పోవడం వాళ్ల కుటుంబానికే కాదు ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు ఇది ఒక తీరని లోటని ఎమ్మెల్యే అన్నారు. ఎన్ని ఒడిదొడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతాలను, ఎత్తిన కాంగ్రెస్ జెండాను ఏనాడూ



దించలేదని పేర్కొన్నారు. నమ్ముకున్న కార్యకర్తలు, ప్రజలకు అన్నివేళలా సహాయ సహకారాలను అందిస్తూ అండగా నిలిచారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఒక మంచి లీడర్ ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో తెలంగాణ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో ప్రవేశపెట్టిన గిరిజనేతరుల రిజర్వేషన్ రద్దు చేయాలి

**భద్రాద్రి, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, జిల్లాలలో జడ్పీ చైర్మన్ పదవులు ఆదివాసులకే మాత్రమే కేటాయించాలి**

**ఆదివాసీ సంక్షేమ పరిషత్ మణుగూరు మండల అధ్యక్షుడు సోలం హరి శంకర్**


**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** 04/10/2025 నాడు మణుగూరు మండల లో జరిగిన సమావేశంలో మండల అధ్యక్షుడు హరి శంకర్ మాట్లాడుతూ, ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ జెడ్పీటీసీ ల రిజర్వేషన్లు ప్రవేశపెట్టింది. కానీ ఏజెన్సీ ప్రాంతంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, రిజర్వేషన్లు ఆదివాసులకు మాత్రమే కేటాయించాలి కానీ గిరిజనేతరులకు అవకాశం కల్పించే రొటేషన్ పద్ధతిని తక్షణమే నిలిపివేయాలి. భారత ప్రభుత్వం మా ఆదివాసులు నివసిస్తున్న ప్రాంతాలను భారత రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్డ్ భూభాగంలో ఏజెన్సీ ప్రాంతాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ నివసిస్తున్నామా ఆదివాసులకు రక్షణ వలయంగా కొన్ని ప్రత్యేక హక్కులు చట్టాలు 1/70 చట్టం, పీసా చట్టం 1976, వంటివి ప్రభుత్వం మాకు కల్పించడం జరిగింది. ఈ చట్టాలు ప్రకారం గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతంలోకి వలస రాకూడదు, స్థిర నివాసం ఏర్పాటు చేసుకోకూడదు, ఓటు హక్కు కూడా పొందడానికి వీలు లేదు, అలాంటి త్వరణంలో వారికి రాజకీయ రిజర్వేషన్ ఎలా ఈ తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుంది ప్రశ్నిస్తున్నాం? మా



ఆదివాసి హక్కుల చట్టాలను కాపాడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా అని అడుగుతున్నాం? ప్రస్తుతం అడ్డదారిలో వచ్చి మా రిజర్వేషన్లు తింటున్న లంబాడలపై మా ఆదివాసి ప్రజానీకం న్యాయ పోరాటం చేస్తూ ఉంటే, ఈ తెలంగాణ ప్రభుత్వం ఒకపక్క రాజకీయ రిజర్వేషన్ పేరుతో మా ఆదివాసి సమాజాన్ని అణచివేయాలని చూస్తుంది. తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక సంస్థల ఎన్నికలలో గిరిజనేతరులకు కేటాయించిన రిజర్వేషన్లు రద్దు చేయాలని ఏజెన్సీ ప్రాంతంలో మా ఆదివాసి రిజర్వేషన్ అమలు చేయాలని ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభత్వాన్ని మా ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘం ద్వారా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ నాయకులు తుర్రం రవి కుమార్, కరకగూడెం మండల నాయకులు చందా రామకృష్ణ, పినపాక మండల నాయకులు పడిగా వీరభద్రం, మణుగూరు మండల కమిటీ సభ్యులు మడకం ప్రసాద్, వడ రాంబాబు, కొండ్రు నాగేందర్, సోలం కుమార్ స్వామి, గొగ్గల కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్**




**సామాన్యుడి అస్త్రం పెద్దపలి:** రాబోయో స్థానిక జడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిలుపునిచ్చారు. జెడ్పిటిసి తో పాటు అత్యధికంగా ఎంపిటిసి సీట్లు గెలుచుకొని ఎంపీపీ కైవసం చేసుకోవాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వోరుగల శ్రీనివాస్, నాయకులు కడారి తిరుపతి, పూసల తిరుపతి, సురకంటి సత్తిరెడ్డి, పురుషోత్తం అనిల్ గౌడ్, ఇస్లావత్ రవి నాయక్, చెట్ల కిషన్, లింగంపల్లి మహేష్, తోట మల్లేశం, సుధీర్, అమీరి శెట్టి లక్ష్మీనారాయణ, కొత్త శ్రీనివాస్, శ్యాంసుందర్ రెడ్డి, తడగొండ రాజు, దేశెట్టి లక్ష్మీ రాజం, బండారు శ్రీనివాస్ పటేల్, సత్యనారాయణ రెడ్డి, రవి పలువురు నాయకులు పాల్గొన్నారు

## సిపిఎం అభ్యర్థులను గెలిపించండి భూక్యా వీరభద్రం



**సామాన్యుడు అస్త్రం వైరా :** సిపిఎం సిపిఎం ఏన్కూరు మండల కమిటీ సమావేశం ఇటికాల లెనిన్ అధ్యక్షతన సిపిఎం ఆఫీస్ నందు జరిగింది ఈ సమావేశానికి సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం పాల్గొని మాట్లాడారు స్థానిక ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఏన్కూరు మండలంలోని 10 ఎంపీటీసీ ప్రాణాలతోపాటు జడ్పిటిసి స్థానంలో కూడా పోటీ చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు అభ్యర్థులు కూడా ఖరారు అయినట్టు ఆయన ప్రకటన చేశారు ఈరోజు రాజకీయ పరిస్థితులు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఆయన అన్నారు రాష్ట్రంలో నీతిగా నిజాయితీగా ప్రజల కోసం నికరంగా నిలబడే వ్యక్తులను గెలిపించాలని ఆయన అన్నారు ఈ రాష్ట్రంలో ఒక పార్టీలో గెలిచిన వ్యక్తులు ఒక గంటలోనే డబ్బుకోసం అవినీతికి పాల్పడుతూ మరొక పార్టీలోకి వెళు న్నారని ఇది దుర్మార్గమైన చర్యలు అన్నారు నిత్యం కార్మికుల వేతనాల పట్ల వాళ్ల సమస్యల కోసం నిత్యం పోరాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాల మీద పోరాడుతున్న ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దొంత బైన నాగేశ్వరరావు భూక్య రాములు కూరపాటి నరసింహారావు ఎల్లూరి రామచంద్ర రావు వెంకటేశ్వర్లు కిలారి నాగరాజు కాల్ సాని సాయి షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు


## ఉపాధ్యాయుడి కోసం నిరసన చేసిన గ్రామస్తులు

**సామాన్యుడు అస్త్రం వైరా :** ఏన్కూర్ మండలంలోని మండలంలోని తిమ్మా రావు పేట ప్రాథమిక పాఠశాల లో పనిచేస్తున్న చంద్ర శేఖర్ అనే ఉపాధ్యాయుడిని డిప్యుటేషన్ మీద కొత్త మేడిపల్లి కి బదిలీ చేయటాన్ని గ్రామస్థులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాటశాల ముందు నిరసన వ్యక్తం చేశారు. సుమారు 60 మంది పిల్లలు ఉన్న పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా ఒకరిని బదిలీ చేయటంతో గ్రామస్థులు నిరసన వ్యక్తం చేస్తూ మళ్ళీ సదరు ఉపాధ్యాయుడిని తిరిగి పాటశాల కు రప్పించాలని డిమాండ్ చేశారు. చంద్రశేఖర్ వల్లే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని పిల్లలు చక్కగా చదువుతున్నారు అని తనని వెంటనే రప్పించాలని ఈ సందర్భంగా కోరారు




## శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శాంతి కల్యాణం వైభవంగా

**సామాన్యుడి అస్త్రం ఇల్లంతకుంట:** అపర అయోధ్య పురి, అపర భద్రాద్రిగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో దసరా (శ్రీరామ శరన్నవరాత్రుల వేడుకలు) ఘనంగా ముగిశాయి. గ్రామ దేవాలయంలో నేడు నిత్య కల్యాణం నిర్వహించగా, అర్చకులు వంశిధరచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, రోజువారీ అర్చనలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం నిర్వహించడం ద్వారా వేడుకలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు కిరణ్, రాంరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మల్లారెడ్డి, ఆలయ సిబ్బంది రాజు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో వేడుకలను వీక్షించారు



# రొమ్ము క్యాన్సర్‌ను తరిమికొట్టే ఫుడ్స్..



ఇటీవలి కాలంలో క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఒకప్పుడు చాలా అరుదుగా ఉండే ఈ వ్యాధి ఇప్పుడు వేగంగా జనాల ప్రాణాలను బలి తీసుకుంటుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తీవ్రమైన సమస్యలను కలిగిస్తోంది. ఈ వ్యాధుల లక్షణాలు ఆలస్యంగా కనిపిస్తాయి. గతంలో బీపీ, షుగర్ అంటే జనాలు తెగ భయపడిపోయేవారు. కానీ ఇప్పుడు ఈ వ్యాధులు సాధారణమైపోయాయి. దీర్ఘకాలిక వ్యాధుల గురించి భయపడినంతగా వీటి గురించి పెద్దగా ఆందోళన చెందడం లేదు. అదే హఠాత్తుగా ఏదైనా ప్రాణాంతక వ్యాధి వస్తే.. అంత తేలికగా తగ్గదు. వీటిని నియంత్రించడం తప్ప వేరే మార్గం లేదు. ఇటీవలి కాలంలో క్యాన్సర్ రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఒకప్పుడు చాలా అరుదుగా ఉండే ఈ వ్యాధి ఇప్పుడు వేగంగా జనాల ప్రాణాలను బలి తీసుకుంటుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ తీవ్రమైన సమస్యలను కలిగిస్తోంది. ఈ వ్యాధుల లక్షణాలు ఆలస్యంగా కనిపిస్తాయి. అందుకే దీనిని విస్మరించడం అంత మంచిదికాదు. పోషకాహార నిపుణురాలు లిమా మహాజన్ రొమ్ము క్యాన్సర్‌ను మందుల ద్వారానే కాకుండా కొన్ని రకాల ఆహారాల ద్వారా కూడా తగ్గించవచ్చని అంటున్నారు.

దానిమ్మ: దానిమ్మ పండులో అనేక పోషకాలు ఉంటాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా అధికంగా ఉంటాయి. దానిమ్మ గింజలు రక్తహీనతను తగ్గించడంలో సహాయపడటమే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడతాయి. దానిమ్మ గింజలు జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అవి మధుమేహాన్ని తగ్గించడంలో కూడా సహాయపడతాయి. వాటిలో ఉండే యాంటీఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నివారిస్తాయి. ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్ కణాలపై ఇవి పోరాడుతాయి. అందుకే మహిళలు దానిమ్మ పండ్లను క్రమం తప్పకుండా తినాలని పోషకాహార నిపుణురాలు లిమా మహాజన్ అంటున్నారు.

సోయా ఉత్పత్తులు: సాధారణంగా సోయా పాలు, టోఫు, సోయా గింజలు, సోయా సాస్ వంటి సోయా ఉత్పత్తులు రొమ్ము క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తాయి. ఎందుకంటే సోయాబీన్స్‌తో తయారు చేయబడిన ఉత్పత్తులు పోషకాలతో సమృద్ధిగా ఉండటమే కాకుండా ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉంటాయి. ఇవి గుండె జబ్బుల నుంచి రక్షించడానికి కూడా సహాయపడతాయి. సోయాలోని ఐసోఫ్లేవోన్లు ఈస్ట్రోజెన్ హార్మోన్ల సక్రమ విడుదలకు సహాయపడతాయి. ఇది హార్మోన్ సంబంధిత సమస్యలను నివారిస్తుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను నివారించడంలో ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

కూరగాయలు: కొన్ని రకాల కూరగాయలు క్యాన్సర్ కణాలను నివారించడంలో చాలా ముఖ్యమైనవి. వాటిలో బ్రోకలీ, కాలీఫ్లవర్, క్యాబేజీ ఉన్నాయి. వాటిలో సల్ఫోరాఫేన్ ఉంటుంది. ఇది కాలేయాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడుతుంది. ఈస్ట్రోజెన్ స్థాయిలను అదుపులో ఉంచుతుంది. అదేవిధంగా అవి క్యాన్సర్ కణితుల పెరుగుదలను నిరోధిస్తాయి. బ్రోకలీలో విటమిన్లు సి, కె కూడా ఉంటాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడం నుండి బరువు తగ్గడం వరకు ప్రతిదానికీ సహాయపడుతుంది. అంతే కాదు క్యాన్సర్ కణాలతో పోరాడడంలో సల్ఫోరాఫేన్ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అంతే కాదు, ఇది గుండె ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మధుమేహాన్ని నియంత్రించడంలో ముఖ్యంగా ఉపయోగపడుతుంది. ఇది హార్మోన్ల అసమతుల్యత సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

గూస్బెర్రీ, పియర్: క్యాన్సర్ కణాల పెరుగుదలను నివారించడానికి ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని ఆహారాలు గూస్బెర్రీ, పియర్ పండ్లు. గూస్బెర్రీలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. అలాగే గూస్బెర్రీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తాయి. శరీరం నుంచి పేరుకుపోయిన విషాన్ని తొలగించడంలో, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. పియర్ కూడా ఇలాంటి ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. తద్వారా రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. క్యాన్సర్ కణాల పెరుగుదలను గణనీయంగా నిరోధించడంలో సహాయపడుతుంది. అందువల్ల ఈ రెండింటినీ క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

# షుగర్ పేషెంట్స్‌కు సంజీవని



మధుమేహ రోగులు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి ఎర్ర బచ్చలికూరను తీసుకోవాలి. అమరాంత్ అని కూడా పిలువబడే ఎర్ర బచ్చలికూర పాలకూర లాగా వండితింటారు. ఈ కూర రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఈ ఆకు కూర యాంటీ-ఆక్సిడెంట్లకు మంచి మూలం. పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇందులో ఆంథోసైనిన్లు ఉంటాయి. ఇవి దీనికి విలక్షణమైన రంగును ఇస్తాయి. ఎర్ర బచ్చలికూరలో ఇనుము పుష్కలంగా ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ పెంచడంలో సహాయపడుతుంది. ఇది రక్తహీనతను తగ్గించడంలో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా తరచుగా రక్తహీనతతో బాధపడే మహిళలకు ఎంతో మేలు చేస్తుంది. కెరోటిన్స్ విటమిన్ ఎ పుష్కలంగా ఉన్నాయి. ఇవి రెండూ కంటి ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిని తీసుకోవడం వల్ల దృష్టి మెరుగుపడుతుంది. కంటిశుక్లం వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎర్ర బచ్చలికూరలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ప్రక్రియను సజావుగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, ఆమ్లత్వం వంటి సమస్యల నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థ బలహీనంగా మారే వేసవిలో ఈ కూరగాయ ఉపశమనం కలిగిస్తుంది. ఎర్ర బచ్చలికూర బరువు తగ్గాలనుకునే వారికి అనువైన ఎంపిక. ఇందులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లు ఉంచడంలో సహాయపడుతుంది. ఆకలి బాధను తగ్గిస్తుంది. ఇంకా, దీని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. మీ రంగును మెరుగుపరుస్తాయి. ఎర్ర బచ్చలికూర తీసుకోవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులోని ఐరన్, ఫోలేట్ కంటెంట్ శిశువు అభివృద్ధికి సహాయపడుతుంది. తల్లి రక్తహీనతను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. అయితే, వీటిలో దేనినైనా మీ ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకునే ముందు వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం. ఎర్ర బచ్చలికూరలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది మధుమేహ వ్యాధిగ్రస్తులకు అద్భుతమైన ఆహారంగా మారుతుంది. దీని తక్కువ గ్లైసెమిక్ సూచిక రక్తంలో చక్కెర వేగంగా పెరగకుండా నిరోధిస్తుంది. ఇంకా, ఎర్ర పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది గ్లూకోజ్ శోషణను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను మెరుగుపరుస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. ఇందులో ఫ్లేవనాయిడ్లు అనే రసాయనాలు ఉంటాయి. ఇవి యాంటీ-డయాబెటిక్ లక్షణాలను కలిగి ఉంటాయి.



# బాగా పండిన అరటి పండు అమృతంతో సమానం..

అనేక వ్యాధులను నయం చేయడంతోపాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. బాగా పండిన అరటి పండ్లను తినడం వల్ల శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే చక్కెరలను శరీరం సులభంగా గ్రహించడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీంతో అరటిపండ్లు తిన్న వారు నీరసం, అలసట నుంచి వెంటనే బయట పడవచ్చు.బాగా పండిన పండ్లలో విటమిన్ సి, డోపమైన్ వంటివి కూడా అధికంగా ఉంటాయి. బాగా పండిన అరటిపండ్లలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో ఏర్పడే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగించడంలో సహాయపడతాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడటంతోపాటు అనేక తీవ్రమైన వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. బాగా పండిన అరటి పండ్లలో పొటాషియం, మెగ్నిషియం స్థాయిలు అధికంగా ఉంటాయి. ఇవి బీపీని నియంత్రించడంలో ఎంతగానో తోడ్పడతాయి. అంతేకాదు గుండెను ఆరోగ్యంగా ఉంచడం.. గుండె పోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. బాగా పండిన అరటి పండును తింటే అసిడిటీ తగ్గిపోతుంది. బాగా పండిన అరటిపండు తినడం వల్ల జీర్ణాశయ గోడలపై ఉండే మ్యూకస్ పొర రక్షించబడుతుంది. దీంతో కడుపులో మంట, గుండెల్లో మంట, అజీర్తి నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అసిడిటీ ఉండేవారు అరటిపండ్లు తినడం వల్ల ఎంతో ఉపయోగం. బాగా పండిన అరటి పండ్లను తినడం వల్ల సాధారణ పండ్లలో కన్నా రెట్టింపు మొత్తంలో పోషకాలు లభిస్తాయి. అనేక వ్యాధులను నయం చేయడంతోపాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. బాగా పండిన అరటి పండ్లను తినడం వల్ల శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే చక్కెరలను శరీరం సులభంగా గ్రహించడం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. దీంతో అరటిపండ్లు తిన్న వారు నీరసం, అలసట నుంచి వెంటనే బయట పడవచ్చు. దోర అరటి పండ్ల కంటే బాగా పండిన అరటి పండ్లు తేలిగ్గా జీర్ణమవుతాయి. చిన్నారులు, వృద్ధులు సైతం ఇలాంటి పండ్లను సులభంగా జీర్ణం చేసుకోగలుగుతారు.

# చర్మాన్ని తళతళలాడించే గింజలు..

దానిమ్మ గింజలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా దానిమ్మ రోజూ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. రక్తాన్ని వృద్ధి చేయడంతో దానిమ్మ కంటే మరేదీ అంత ప్రయోజనకరంగా ఉండదు.రక్త హీనతతో బాధపడేవారు ప్రతిరోజూ దానిమ్మ గింజలు లేదా దానిమ్మ జ్యూస్ తప్పనిసరిగా తీసుకోవాలి. దానిమ్మ గింజలు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ముఖ్యంగా దానిమ్మ రోజూ తినడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తొలగిపోతాయి. రక్తాన్ని వృద్ధి చేయడంతో దానిమ్మ కంటే మరేదీ అంత ప్రయోజనకరంగా ఉండదు. రక్త హీనతతో బాధపడేవారు ప్రతిరోజూ దానిమ్మ గింజలు లేదా దానిమ్మ జ్యూస్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇది రక్తాన్ని పెంచడంలో సహాయపడుతుంది. దానిమ్మలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇందులోని విటమిన్లు సి, ఇ, ఎ, యాంటీఆక్సిడెంట్లు వంటి వివిధ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. దానిమ్మ సహజంగా హిమోగ్లోబిన్‌ను పెంచడంలో సహాయపడుతుంది. శరీరంలో హిమోగ్లోబిన్ లోపం ఉన్నవారు దానిమ్మను తప్పనిసరిగా తినాలి. దానిమ్మ ఆరోగ్యానికే కాదు. చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. దానిమ్మ తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. చర్మానికి చికిత్స అందించి ప్రకాశవంతంగా మారుస్తుంది.



